# రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమే..

- హ్యాట్రిక్ ముఖ్యమంత్రిగా కేసీఆరే..
- ఢిల్లీ గులాంలు మనకు అక్కరలేదు...
- మతతత్వ బీజేపీకి తెలంగాణలో స్థానం లేదు
- కాంగ్రెస్ అవసరమే లేదు..
- డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్


సమావేశంలో పాల్గొన్న పార్టీ శ్రేణులు

మరిపెడ, అక్టోబర్ 12 : దశాబ్దాల తరబడి అధికారంలో ఉన్న బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు సాధించలేని ప్రగతిని సీఎం కేసీఆర్ తొమ్మిదేళ్లకాలంలోనే చేసి చూపించారని, దేశమే అబ్బురపడేలా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి ఆదర్శంగా నిలిపారని డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ స్పష్టం చేశారు. గురువారం ఆయన మరిపెడ మున్సిపల్ కేంద్రంలో ఏర్పాటు చేసిన డోర్నకల్ నియోజకవర్గస్థాయి సమావేశంలో పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమైక్యపాలకులు తెలంగాణను అడుగడుగునా వంచనకు గురి చేశారని, సాగునీళ్లు లేక పంట భూములు బీడు భూములుగా మారిపోయాయన్నారు. విద్యుత్ కోతలతో వ్యవసాయ, పారిశ్రామిక రంగం కునారిల్లి, ఉపాధి లేక అవస్థలు పడినట్లు తెలిపారు. కులవృత్తిదారులకు పల్లెల్లో పనులు లేక పట్టణాలకు వలసబాట పట్టారన్నారు. స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి సమృద్ధిగా సాగునీరు ఇస్తుండడంతో రైతులు ఏటా రెండు పంటలు పండిస్తూ ఆర్థికంగా బలోపేతమవుతున్నట్లు తెలిపారు. నిరంతర ఉచిత విద్యుత్‌తో వ్యవసాయ, పారిశ్రామిగ రంగంలో ప్రగతి విప్లవం వచ్చిందన్నారు. నియోజకవర్గంలో 75వేల మంది రైతులకు రైతుబంధు ద్వారా ఏడాదికి రూ.180కోట్లు రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నట్లు తెలిపారు. మృత్యువాత పడిన 4వేల మంది రైతు కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున రైతుబీమా అందించినట్లు చెప్పారు. డోర్నకల్ నియోజకవర్గ సమగ్రాభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం మూడు నెలల కాలంలోనే రూ.200 కోట్లు మంజూరు చేసిందని తెలిపారు. రూ.8 కోట్లతో దంతాలపల్లి మండలం పెద్దముప్పారం వద్ద ఆకేరు వాగుపై హైలేవల్ బ్రిడ్జి, మరిపెడ మండలం ఉల్లేపల్లి– మన్నెగూడెం వద్ద రూ.15 కోట్లు, డోర్నకల్ మండలంలో మోతుగడ్డ తండా వద్ద రూ.20 కోట్లతో హైలేవల్ బ్రిడ్జి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. డోర్నకల్, మరిపెడ మున్సిపల్ కేంద్రాల్లో రూ.120 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులతో పట్టణాల రూపురేఖలు మారినట్లు తెలిపారు. నియోజకవర్గంలో వంద మందికి దళిత బంధు యూనిట్లు అందించామన్నారు. బీసీ, మైనార్టీ బంధు పథకాల ద్వారా 600 మందికి రూ.6 కోట్లు వివిధ దశల్లో అందజేశామన్నారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వంలో పని చేస్తున్నందుకు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు గర్వపడాలన్నారు. రానున్న ఎన్నికలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సమన్వయంతో పనిచేయాలన్నారు. అసంతృప్తులు, సీనియర్లను సమన్వయం చేసుకుంటూ ముందుకుసాగాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న రైతుబంధు, రైతుబీమా, ఉచిత కరెంట్, మత్స్యకారులు, గొల్ల కురుమలు, దళిత బంధు, బీసీ, మైనార్టీ సంక్షేమాన్ని లబ్ధిదారులకు వివరించాలన్నారు. సోషల్ మీడి యా ఇన్‌చార్జిలు చురుగ్గా పనిచేయాలన్నారు.

తెలంగాణలో మతతత్వ బీజేపీకి స్థానం లేదని .. అసమర్థ కాంగ్రెస్ అవసరం లేదని ఎమ్మెల్యే రెడ్యానాయక్ స్పష్టం చేశారు. సుదీర్ఘ రాజకీయ నేపథ్యం ఉన్న బీజేపీ, కాంగ్రెస్ 40 శాసనసభ స్థానాలు ఉన్న మిజోరాంలో ప్రజల మనస్సు గెలవలేకపోయాయన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రమైన మణిపూర్‌లో జరుగుతున్న ఘటనలు సర్వసభ్య సమాజానికి సిగ్గు చేటన్నారు. అనేక పోరాటాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని దోపిడీదారుల చేతుల్లో పెట్టొద్దని కోరారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని ఢిల్లీ గులాంలకు తాకట్టు పెట్టె పార్టీలు మనకు అవసరం లేదన్నారు. తెలంగాణ రాష్ట్రానికి సీఎం కేసీఆర్ పాలన శ్రీరామ రక్ష అని.. రాష్ట్ర ప్రజలే బీఆర్ఎస్‌కు బాస్‌లు అని స్పష్టం చేశారు. వందకు పైగా స్థానాలను బీఆర్ఎస్ సునాయాసంగా గెలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వర్‌రెడ్డి, రైస్ మిల్లర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు డీఎస్ రవిచంద్ర, రామడుగు అచ్చుత్‌రావు, కొంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, పానుగోత్ రాం లాల్, మండలాల అధ్యక్షులు మైదం దేవేందర్, నున్న రమణ, ధర్మరపు వేణు, రవి, ప్రజాప్రతినిధులు గుగులోత్ అరుణారాంబాబు, గుగులోత్ సింధూరాకుమారి, ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, తాళ్లపల్లి శ్రీనివాస్, గాదె అశోక్‌రెడ్డి, వెంకట్రాంనర్సయ్య, దాసరోజు వెంకటేశ్వర్లు, రాము, రవీంద్రనాయక్, వెంకన్న, వెంకన్న, అజ్మీరారెడ్డి, ఆయూబ్‌పాషా, సయ్యాద్ లతీఫ్, మక్సూద్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పాలనలో ప్రతి గడపకూ సంక్షేమం

- అభివృద్ధిలో దేశానికే దిక్సూచి తెలంగాణ రాష్ట్రం
- పార్టీలో చేరిన వారికి భవిష్యత్‌లో సముచితస్థానం
- ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్
- బీజేపీ, కాంగ్రెస్ నుంచి పెద్ద ఎత్తున బీఆర్ఎస్‌లో చేరిన యువత


బీఆర్ఎస్‌లో చేరిన వారితో ఎమ్మెల్యే శంకర్‌నాయక్

ఇనుగుర్తి, అక్టోబర్ 12 : తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రతి ఇంటికీ చేరాయని, పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే దిక్సూచిగా నిలిచిందని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. మహబూబాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ నుంచి యువకులు పెద్ద ఎత్తున బీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే శంకర్‌నాయక్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పార్టీ లో చేరిన వారికి భవిష్యత్‌లో సముచిత స్థానం కల్పిస్తామన్నారు. బీఆర్ఎస్ సర్కారు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గడపగడపకూ వెళ్లి ప్రచారం చేయాలని యువతకు పిలుపునిచ్చారు. గత ప్రభుత్వాలు చేసిన అభివృద్ధిని, ఈ తొమ్మిదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించి మూడోసారి అధికారంలోకి వచ్చే లా యువత అహర్నిశలు కృషి చేయాలన్నారు. మూడోసారి మహబూబాబాద్ బీఆర్ఎస్ ఎమ్మె ల్యే అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నా.. ప్రజలు దీవించాలని కోరారు. పార్టీలో చేరిన యువకులు మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షే మ పథకాలు, అభివృద్ధికి ఆకర్షితులమై పార్టీలో చేరినట్లు తెలిపారు. పార్టీలో చేరిన వారిలో బీజేపీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎండీ రహీమ్, గడ్డం శ్రీకాంత్, వనం సంప త్, గుండ్రపెల్లి పవన్, కొ త్తూరు రాజేశ్, శ్రీధర్, పింగిళి రాజు, బొర్ర శ్రీ కాంత్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఇనుగుర్తి స ర్పంచ్ దార్ల రామ్మూర్తి, పీఏసీఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న, ఎంపీటీసీ రజితాశ్రీనివాస్, గ్రామ అధ్యక్షుడు బేతమల్ల చంద్రయ్య, పార్టీ ప్రధాన కార్యదర్శి గండు నాగన్న, లాలుతండా సర్పంచ్ బానోత్ రామన్ననాయక్, సోషల్ మీడియా మండల ఇన్‌చార్జి దార్ల భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## ఈజీఎస్ పనులు చేపట్టండి

**కలెక్టర్ కే శశాంక**

మహబూబాబాద్, అక్టోబర్ 12: ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా శాంక్షన్ అయిన పనులను వెంటనే చేపట్టాలని కలెక్టర్ కే శశాంక అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన కలెక్టరేట్ నుంచి గ్రామాలు, మండలాల్లో పెండింగ్‌లో ఉన్న పనులపై జిల్లా అటవీశాఖ అధికారి రవికిరణ్‌తో కలిసి టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఫారెస్టు, రెవెన్యూ అధికారులు సమన్వయంతో పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. అత్యవసర పనులకు ఎలక్షన్ కమిషన్ ఆదేశాలనుగుణంగా శాంక్షన్ చేయించుకొని పనులను పూర్తి చేసి, నివేదికలను రోజువారీగా తెప్పించుకోవాలని డీఆర్డీవో ను ఆదేశించారు. అనంతరం రవికిరణ్ మాట్లాడుతూ... మండలాల్లో ప నులు జరిగేచోట రేంజ్ అధికారులు తప్పనిసరిగా ఉండాలని చెప్పారు. ట్రెంచింగ్ పనుల్లో రెవెన్యూ అధికారులకు అసైన్‌మెంట్‌కు సంబంధించి సందేహాలుంటే నివృత్తి చేసుకోవాలని సూచించారు. పనులు త్వరగా పూర్తయ్యేలా రెవెన్యూ అధికారులకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీవో సన్యాసయ్య, డివిజనల్, రేంజ్ అటవీ శాఖ అధికారులు, ఎంపీడీవోలు, అధికారులు పాల్గొన్నారు.


జనగామలో సీఎం సభ కోసం మైదానాన్ని చదును చేస్తున్న సిబ్బంది

# 16న జనగామలో ప్రజా ఆశీర్వాద సభ

**ఉమ్మడి జిల్లాలో తొలి ఎన్నికల శంఖారావాన్ని పూరించనున్న సీఎం**

జనగామ, అక్టోబర్ 12 (నమస్తే తెలంగాణ) : జనగామలో ఈనెల 16న సీఎం కేసీఆర్ పాల్గొననున్న ప్రగతి ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాట్లు చకచకా జరుగుతున్నాయి. సిద్దిపేట రోడ్డులో వికాస్ నగర్ వద్ద మెడికల్ కాలేజీ కోసం కేటాయించిన స్థలంలో సభా వేదిక కోసం మైదానాన్ని చదును చేయడం దాదాపు పూర్తయింది. స్థానిక ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి సభా వేదిక స్థలాన్ని పరిశీలించి ఏర్పాట్లపై మరిన్ని సూచనలు చేశారు. చేర్యాల, కొమురవెల్లి, దూల్మిట్ట, మద్దూరు, బచ్చన్నపేట మండలాల నుంచి వచ్చే వాహనాలకు సిద్దిపేట రోడ్డులో శామీర్‌పేట–పసరుమడ్ల మార్గంలో పార్కింగ్‌కు స్థలాన్ని పరిశీలించారు. అదేవిధంగా నర్మెట, తరిగొప్పుల, జనగామ రూరల్ మండలాల నుంచి వచ్చే వాహనాలకు వడ్లకొండ బైపాస్ రోడ్డులో, రఘునాథపల్లి వైపు నుంచి వచ్చే వాహనాలకు ప్రెస్టన్ మైదానం, సూర్యాపేట వైపు నుంచి వచ్చే వాహనాలకు బతుకమ్మకుంట, ఎన్ఎంఆర్ గార్డెన్ ప్రాంతాల్లో పార్కింగ్ ఏర్పాట్లను పరిశీలించాలని బీఆర్ఎస్ నాయకులు పోలీసులను కోరారు. సీఎం కేసీఆర్ హెలిప్యాడ్ కోసం వికాస్‌నగర్‌లో బీఆర్ఎస్ సన్నాహక సభ జరిగిన స్థలాన్ని పరిశీలించాలని భావిస్తుండగా, బతుకమ్మకుంట లేదా కలెక్టరేట్ ప్రాంగణంలో ఇప్పటికే నిర్మించి ఉన్న హెలిప్యాడ్లను కూడా పరిగణలోకి తీసుకుంటున్నారు. బతుకమ్మకుంట, కలెక్టరేట్ వద్ద హెలిప్యాడ్‌ను ఏర్పాటు చేస్తే అక్కడి నుంచి రోడ్డుమార్గంలో కేసీఆర్ రావాల్సి ఉండడంతో ట్రాఫిక్ వంటి సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఉంది. వికాస్‌నగర్ స్థలంలో హెలీప్యాడ్‌ను ఏర్పాటు చేస్తే కేసీఆర్ జనగామ చేరుకున్న 5 నిమిషాల వ్యవధిలో సభాస్థలికి రావచ్చని, తిరుగు ప్రయాణంలో కూడా ఎలాంటి ఇబ్బందులు ఉం డవు. ఇక కేసీఆర్ సభ మైదానం చదును చేసే ప్రక్రియ దాదాపు పూర్తి కావొచ్చింది. శుక్రవారం నుంచి బారికేట్లు, షామియానాలు, కుర్చీలు, ఫెక్సీ లు, వేదిక నిర్మాణం వంటి పనులు ప్రారంభమవుతాయని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. బహిరంగ సభ, సీఎం సభాస్థలి, హెలీప్యాడ్ వద్ద బందోబస్తు వంటి ఏర్పాట్లపై పోలీసుశాఖ కసరత్తు చేస్తున్నది.


వంగాలపల్లిలో పాటల సీడీని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ కడియం శ్రీహరి

# ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా..

- ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- 'స్టేషన్ ఘనపూర్ గడ్డ'పై బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి

చిల్పూరు,అక్టోబర్ 12 : అసెంబ్లీ ఎన్నికల్లో తనను నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, స్టేషన్‌ఘన్‌పూర్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. గురువారం మండలంలోని వంగాలపల్లిలో పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు చిట్యాల దయాకర్ అధ్యక్షతన నిర్వహించిన బీఆర్ఎస్ గ్రామ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో కడియం శ్రీహరి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సీఎం కేసీఆర్ తనను ఆశీర్వదించి ఎమ్మెల్యే అభ్యర్థిగా మీ ముందుకు పంపించారని, నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించి గెలిపించి సీఎం కేసీఆర్‌కు కానుకగా ఇవ్వాలని కోరారు. నియోజకవరాన్ని మరింతగా అభివృద్ధి చేస్తానని, స్టేషన్‌ఘన్‌పూర్ గడ్డపై బీఆర్ఎస్ జెండాఎగరడం ఖాయమన్నారు. 'వంగాలపల్లి గ్రామాన్ని అభివృద్ధి చేసే బాధ్యత నాది. గ్రామంలో ఒక్క గుడిసె లేకుండా అభివృద్ధి చేస్తా' అన్నారు. బీఆర్ఎస్ సర్కారు తొమ్మిదేళ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతి కార్యకర్త ప్రజల్లోకి తీసుకెళ్లాలని పేర్కొన్నారు. అభివృద్ధిని ఓర్వలేని కాంగ్రె స్, బీజేపీ నాయకులు ప్రజలను మభ్య పెట్టాలని చూస్తున్నారని, వారికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. అభివృద్ధి చేసే బీఆర్ఎస్‌కే ప్రజలు అండగా నిలుస్తారన్నారు. అనంతరం 'జయహో కడియం' పాటల సీడీని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ బొమ్మిశెట్టి సరి తాబాలరాజు, మండల అధ్యక్షుడు రమేశ్‌నాయక్, సర్పంచ్ ఆరూరి ప్రణితా ప్రదీప్‌కుమార్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు మామిడాల లింగారెడ్డి, నాయకులు ఇల్లందుల సుదర్శన్, బాలరా జు, రాజు, స్వామి, మాజీ సర్పంచులు, సమ్మ య్య, చేరాలు, నరేందర్, మాజీ ఎంపీటీసీలు, కడియం యువసేన నాయకులు పాల్గొన్నారు.